

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

శుక్రవారం 26 జనవరి 2024 | పేజీలు : 04


# 18 సంవత్సరాలు నిండిన వారు ఓటు హక్కు కోసం నమోదు చేసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి**



కార్యక్రమంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి



సీనియర్ ఓటర్‌ను సన్మానిస్తున్న దృశ్యం

**అనంతపురం కలెక్టరేట్, జనవరి 25 ప్రభాతవార్త**

ప్రజాస్వామ్య దేశంలో ఓటు వజ్రాయుధమని, ప్రతి ఒక్కరు నిష్పక్షపాతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి పేర్కొన్నారు. గురువారం అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో నిర్వహించిన 14వ జాతీయ ఓటర్ల దినోత్సవం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి, నగర పాలక సంస్థ కమీషనర్ మేఘస్వరూప్, డిఆర్ఒ గాయత్రీదేవి, అనంతపురం ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ దివాకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2024 జనవరి 1 నాటికి 18 సంవత్సరాలు నిండిన వారికి ఈ సంవత్సరం జరగబోయే పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల్లో ఓటు వినియోగానికి హక్కు కల్పించడం జరిగిందన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు నమోదు చేసుకోవాలన్నార. ఇందుకోసం స్పెషల్ క్యాంపెయిన్ పెట్టి ఓటును నమోదు చేయాలని, స్వీప్ యాక్టివిటీల్లో భాగంగా ఓటు హక్కు నమోదు చేపట్టామని, అవగాహన కల్పించామన్నారు. ఈవిఎంల ఉపయోగంపై కూడా విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. ఎన్నికల రోజు ఖచ్చితంగా పోలింగ్ కేంద్రానికి వచ్చి నిష్పక్షపాతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. మీ ప్రాంతాలకు దగ్గరలోనే పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఆయా పోలింగ్ కేంద్రాల్లో మరుగుదొడ్లు, తాగునీరు. ఫర్నీచర్, మెడికల్ టీం ఏర్పాటు, తదితర అన్ని అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి వసతులు కల్పిస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరికి ఓటు స్లిప్పులను త్వరలో అందిస్తామని, ఎలాంటి ఒత్తిళ్లకు తలొగ్గకుండా ఓటు వేయాలని, ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. విద్యార్థులు వారి స్నేహితులకు ఓటు హక్కు నమోదుపై తెలియచేయాలన్నారు. మన దేశానికి ఉన్న చరిత్ర ఏ దేశానికి లేదని భవిష్యత్తులో మన దేశం అత్యంత శక్తివంతమైన దేశంగా మారనుందన్నారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు రావడం జరిగిందని, రిగ్గింగ్, మాల్ ప్రాక్టీస్‌కు ఎలాంటి అవకాశం లేకుండా ఎన్నికల నిర్వహణకు ఇది దోహదపడుతుందన్నారు. అనంతరం నగరపాలక సంస్థ కమీషనర్ మేఘస్వరూప్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఓటు హక్కును బాధ్యతగా ఉపయోగించుకోవాలన్నారు. డిఆర్ఒ గాయత్రీదేవి మాట్లాడుతూ మనది అతి పెద్ద ప్రజాస్వామ్యదేశమని మన దేశంలో ఓటు హక్కుకు అత్యధిక ప్రాధాన్యత వుంటుందన్నారు. మొదటి సారి ఓటర్లుగా నమోదు చేసుకున్న విద్యార్థులకు ఎపిక్ కార్డులను జిల్లా కలెక్టర్ పంపిణీ చేవారు. ఓటర్ల జాబితా తయారీలో బాగా పనిచేసిన ఎన్నికల డిప్యూటి తహశీల్దార్లకు, సీనియర్ అసిస్టెంట్లకు మెమొంటోలను జిల్లా కలెక్టర్ అందచేశారు. సీనియర్ ఓటర్లను సన్మానించారు. అంతకుముందు ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు అవుతామని ఓటు హక్కును వినియోగించుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఒలు గ్రంధి వెంకటేష్, రాణిసుస్మిత, ఈఆర్‌ఒలు సుధారాణి, వెంకటేశ్వర్లు, వరప్రసాద్, కరుణకుమారి, వెంకటనారాయణమ్మ, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, తహశీల్దార్లు బాలకిషన్, హరికుమార్, ఎన్నికల సెల్ సూపరింటెండెంట్ భాస్కర్, సీనియర్ అసిస్టెంట్ శామ్యూల్, విద్యార్థినీ, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# రసవత్తరంగా కళ్యాణదుర్గం టిడిపి రాజకీయం

**- ఇద్దరు నేతల మధ్య భగ్గు మంటున్న తారా స్థాయికి గ్రూపు రాజకీయాలు - తెరపైకి అమిలినేని సురేంద్ర బాబు**



అమిలినేని సురేంద్ర బాబు



ఉమా మహేశ్వరనాయుడు



హనుమంతరాయ చౌదరి



తలారి రంగయ్య

**అనంతపురం, జనవరి 25 ప్రభాతవార్త బ్యూరో**

అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం శాసనసభ స్థానంలో టిడిపి రాజకీయాలు రసవత్తరంగా మారాయి. ఎన్నికలు ముంచుకొస్తున్న నేపథ్యంలో అక్కడ రాజకీయాలు ఇద్దరు టిడిపి నేతల మధ్య గ్రూపు రాజకీయాలు చర్చనీయాంశంగా మారాయి. కళ్యాణదుర్గం టిడిపి నియోజకవర్గం ఇన్‌చార్జ్ ఉమా మహేశ్వర్‌నాయుడు, మాజీ ఎమ్మెల్యే హనుమంత రాయ చౌదరి వర్గం వారు తమకే టికెట్టు కావాలని ఇద్దరు పోటాపోటీగా ప్రయత్నిస్తున్నారు. ఉమా మహేశ్వర్‌నాయుడు గత ఎన్నికల్లో టిడిపి తరపున పోటీ చేసి ఓడిపోయారు. మళ్లీ ఈ ఎన్నికల్లో టీడీపీ తరుపున పోటీ చేసి అదృష్టాన్ని పరిక్షించుకోవాల నుకున్నారు. ఇదే సమయంలో మాజీ ఎమ్మెల్యే హనుమంతరాయ చౌదరి, తన కుమారుడు మారుతి చౌదరి, లేదా కోడలు ఉన్నం వరలక్ష్మికి టిడిపి టికెట్టు ఇప్పించుకుని ఎన్నికల బరిలో దిగాలని ఉన్నారు. ఈ నేపథ్యంలో తన కోడలు వరలక్ష్మి ద్వారా చీరల పంపిణీ చేస్తూ టిడిపి పథకాలను జనంలోకి తీసుకెళ్లేందుకు హనుమంత రాయ చౌదరి, ఆయన కోడలు వరలక్ష్మి రోజూ ఏదో కార్యక్రమం చేపడుతూనే ఉన్నారు. ఇదే సమయంలో కళ్యాణదుర్గం టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఉమా మహేశ్వర్‌నాయుడు తనదైన శైలిలో గ్రామాల్లో చురుగ్గా పర్యటిస్తున్నారు. అయితే ఇంత వరకు భాగానే ఉంది. ఇటు ఉమా మహేశ్వరనాయుడు వర్గం అటు మాజీ ఎమ్మెల్యే హనుమంతరాయ చౌదరి వర్గం పలు సందర్భాల్లో పోటాపోటీ కార్యక్రమాలు నిర్వహిస్తుండటం తెలుగు దేశం పార్టీ అధిష్టాన వర్గానికి తలనొప్పిగా తయారైంది. ఒకరికి టికెట్టు ఇస్తే.. మరొకరు ఓడించుతీరుతామన్న రీతిలో ఆ పార్టీ నాయకుల ప్రయత్నాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో రాబోయే శాసనసభ ఎన్నికలు తెలుగుదేశం పార్టీకి ప్రతిష్టాత్మకంగా మారడంతో తెలుగుదేశం పార్టీ బలంగా ఉన్న గ్రూపు రాజకీయాల వల్ల కళ్యాణదుర్గం స్థానాన్ని కోల్పోతామేమోనన్న ఆందోళన టిడిపి అధిష్టానానికి వచ్చింది. ఈ పరిస్థితుల్లో ఉమ్మడి అనంతపురం జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి నిర్మాణ సంస్థ ద్వారా గుర్తింపు తెచ్చుకున్న ఎస్ఆర్ ఇన్‌ఫ్రా డెవలపర్ అధినేత అమిలినేని సురేంద్రబాబు పేరు ప్రస్తుతం తెరపైకి వచ్చింది. సురేంద్రబాబును కళ్యాణదుర్గం నుంచి టిడిపి తరపున బరిలో దింపేందుకు ఆ పార్టీ అధిష్టాన వర్గం ప్రధానంగా పరిశీలిస్తున్నట్లు తాజా సమాచారం. గతంలో రెండుమూడు విడుతలుగా టికెట్టు వచ్చినట్లే వచ్చి చేజారి పోయినందున బిఫాం వచ్చిన తర్వాతే ఎన్నికల రణరంగంలో దిగాలని ఎస్ఆర్ ఇన్‌ఫ్రా డెవలపర్ అధినేత అమిలినేని సురేంద్రబాబు బావిస్తున్నట్లు సమాచారం. రహదారుల నిర్మాణంలోనూ, ప్రాజెక్టుల నిర్మాణంలోనూ ఆ సంస్థ జిల్లాలో కీలకంగా పని చేసింది. అయితే ఆ సంస్థ అధినేత సురేంద్రబాబు గత దశాబ్ద కాలంగా ఎన్నికల్లో కలిసి రాలేదని చెప్పవచ్చు. గడిచిన మూడు నెన్నికల్లో అమిలినేని సురేంద్రబాబు పేరు బలంగా వినిపించినా చివరి నిమిషంలో ఎవరో ఒకరు సీటు చేజిక్కించుకుంటూ వెళ్లారు. 2009లో సినీనటుడు చిరంజీవి ప్రజా రాజ్యం పార్టీ పెట్టినపు ్పడు చిరంజీవి సభకు జన సమీకరణ భాగా చేసి సురేంద్ర బాబు అందరి కళ్లల్లో పడ్డారు. అయితే అప్పటి ఎన్నికల్లో అనంతపురం అర్బన్ టికెట్ సురేంద్రబాబుకు వస్తుందని ఆశించినా చివరి నిమిషంలో మిస్ అయింది. 2014లో అనంతపురం స్థానం నుంచి పోటీ చేస్తారని ప్రచారం జరిగింది. నామినేషన్ వేసుకోమని టిడిపి అధిష్టాన వర్గం నుంచి సంకేతాలు వచ్చినా రాత్రికిరాత్రే మార్పులు జరడంతో ఆ ఎన్నికల్లో కూడా సురేంద్రబాబు తప్పు కోవాల్సి వచ్చింది. 2019 ఎన్నికలో కళ్యాణదుర్గం స్థానం నుంచి సురేంద్రబాబుకు టిడిపి టికెట్టు ఖరారైందని సమాచారం రావడంతో కళాక్యణదుర్గంలో పార్టీ కార్యాలయం ఏర్పాటు చేసి ప్రచారానికి సన్నద్ధం కూడా అయ్యారు. అయితే ఆ ఎన్నికల్లో కూడా కొందరు నేతల ఒత్తిళ్ల వల్ల చివరి నిమిషంలో టిడిపి టికెట్టు అమిలినేని సురేంద్రీబాబుకు చేజారి పోయింది. ఈ నేపథ్యంలో ప్రస్తుతం కళ్యాణదుర్గం నియోజకవర్గంలో టిడిపి ముఖ్య నేతల మధ్య గ్రూపు రాజకీయాలు తారాస్థాయికి చేరడంతో అర్థబలం, అంగబలం ఉన్న, ప్రముఖ నిర్మాణ సంస్థ సురేంద్రబాబుకు టిడిపి టికెట్టు ఇచ్చి ఎన్నికల బరిలో దిపంపాలని ఆ పార్టీ అధిష్టాన వర్గం సమాలోచన చేస్తున్నట్లు తెలియవచ్చింది. ఈ నెల 27వ తేదిన ఉరవకొండకు టిడిపి అధినేత చంద్రబాబునాయుడు వస్తున్నందున కళ్యాణదుర్గం స్థానం విషయం కూడా చర్చకు వచ్చే అవకాశం కనిపిస్తోంది. ఇందులోభాగంగా పార్టీ అధినేత చంద్రబాబు స్థానిక నేతలతో చర్చించి ఓ నిర్ణం తీసుకునే అవకాశం ఉందని పార్టీ పరిశీలకులు భావిస్తున్నారు. కళ్యాణదుర్గం స్థానం నుంచి టిడిపి తరుపున ఎన్నికల్లో నిలిచి మిగతా 4లో...

# చంద్రబాబుతో జెసి సోదరుల భేటి

- ఎంపి సీటా ? తాడిపత్రి సీటా ?- ఆ నలుగురు కలిశారు..
- చంద్రబాబు ఏమి హామీ ఇచ్చారో..



మాజీ మంత్రి జెసి దివాకర్‌రెడ్డి, కుమారులు జెసి పవన్‌రెడ్డి, జెసి అస్మిత్‌రెడ్డి

**అనంతపురం, జనవరి 25 ప్రభాతవార్త బ్యూరో**

టిడిపి అధినేత చంద్రబాబునాయుడును గురువారం జెసి సోదరులు హైదరాబాద్‌లో కలవడం చోటు చేసుకుంది. తండ్రులు, కొడుకులు నలుగురు ప్రత్యేకంగా ఎన్నికల సమయంలో కలవడంచాలాసేపు చర్చించడం విశేషం. చంద్రబాబునాయుడు స్వగృహంలో మాజీ ఎంపి జెసి దివాకర్‌రెడ్డి, ఆయన కుమారుడు జెసి పవన్‌రెడ్డి, తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్, మాజీ ఎమ్మెల్యే జెసి ప్రభాకర్‌రెడ్డి, ఆయన తనయుడు జెసి అస్మిత్‌రెడ్డి ప్రత్యేకంగా కలిసినట్లు సమాచారం. ఎందుకోసం చంద్రబాబును కలిశారు. అన్నది తెలియ రావటం లేదు. ముఖ్యంగా రెండు విషయాలపైన వీరు చంత్రబాబుతో కలిసినట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగా తాడిపత్రి సీటుకు సంబంధించి పలు సర్వేల్లో జెసి దివాకర్‌రెడ్డి, జెసి పవన్‌రెడ్డి పేర్లు ప్రముఖంగా వచ్చాయని అందులో భాగంగా జెసి పవన్‌రెడ్డికి తాడిపత్రి సీటు ఇచ్చేందుకు టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు మొగ్గ చూపుతున్నట్లు వార్తలొస్తున్నాయి. అందులో భాగంగానే జెసి సోదరులను టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు పిలిపించినట్లు చర్చ జరుగుతోంది. ఇందులో భాగంగా జెసి అశ్మిత్‌రెడ్డికే తాడిపత్రి టికెట్ ఇవ్వాలని జెసి ప్రభాకర్‌రెడ్డి గట్టిగా పట్టు బట్టినట్లు తెలుస్తోంది. ఈ విషయంలో తుదిగా చంద్రబాబు ఏమి సమాధానం చెప్పాదన్నది తెలియరావడంలేదు. కాగా అనంతపురం పార్లమెంట్‌కు రాబోయే ఎన్నికల్లో టిడిపి తరపున పోటీ చేయాలని టిడిపి యువనేత జెసి పవన్‌రెడ్డి ఆశిస్తున్నారు.. ఇదే స్థానం నుంచి గత ఎన్నికల్లో పోటీ చేసి పవన్‌రెడ్డి ఓడిపోయిన విషయం తెలిసిందే. అనంతపురం పార్లమెంట్ నుంచి తన పోటీ చేసేందుకు తమకు అవకాశం ఇస్తే అనంతపురం పార్లమెంట్‌తో మిగతా శాసన సభ స్థానాలు కూడా గెలుపు బాధ్యతలను తీసుకొంటామని జెసి సోదరులు చెబుతున్నట్లు సమాచారం. అనంతపురం పార్లమెంట్ సీటు విషయంలో జెసి సోదరులు గట్టిగా అడిగినట్లు సామాచారం.. పార్టీ అధినేత చందబాబు వారికి ఏమి హామీ ఇచ్చారు అన్నది తెలియాల్సి ఉంది. ఇప్పటికే వైసీపీలో అనంతపురం పార్లమెంట్ సీట్‌ను శంకర్ నారాయణ (కురుభ), హిందూపురం పార్లమెంట్ సీటును మాజీ ఎంపి శాంత (వాల్మీకి)లకు ఇచ్చారు. వీరికి పోటీగా ఎంపి సీటులకు టిడిపితరపున మాజీ ఎంపిలు బి.కె.పార్థసారధి, కాలువ శ్రీనివాసులును బరిలోకి దింపే అవకాశం ఉందని టిడిపిలో చర్చ జోరుగా ప్రచారం సాగుతోంది. అయితే వాళ్ల ఇద్దరు ఎంపిలు వెళ్లేందుకు ఒప్పుకోవటం లేదు. ఎమ్మెల్యేలుగా పోటీ చేయాలని కాలువ, బి.కె.గట్టి పట్టుదలతో ఉన్నారు. ఈ నేపథ్యంలో టిడిపి యువ నాయకుడు జెసి పవన్‌రెడ్డికి అనంతపురం ఎంపి సీటు ఇస్తారా. తాడిపత్రి సీటు ఇస్తారా అన్నది చర్చనీయాంశంగా మారింది. ఇదే సమయంలో తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి అల్లుడైన రాయదుర్గం టిడిపి నేత దీపక్‌రెడ్డికి రాయదుర్గం టిడిపి టికెట్ కోసం గట్టిగా ప్రయత్నిస్తున్నారు. కాలవ శ్రీనివాసులును ఎంపీగా పంపితే దీపక్‌రెడ్డికి రాయదుర్గం సీటుఇచ్చే అవకాశముంది. టిడిపి అధినేత చంద్రబాబునాయుడు వద్ద ఈ సీట్ల విషయం చర్చకు వచ్చాయని, ఇందులో ఓ కొలిక్కి వచ్చి వుంటాయని పార్టీ వర్గాల భోగట్టా.

# ఇచ్చిన మాట ప్రకారం బకాయిల మొత్తం చెల్లించిన గొప్ప వ్యక్తి జగన్..!

- జగన్‌మోహన్‌రెడ్డి రాక ముందు మనం ఎలా బతికాం..ఇప్పుడు ఎలా బతుకుతున్నామో ఈ మార్పు ప్రతి ఒక్కరూ గమనించాలి
- గత ప్రభుత్వంలో చంద్రబాబు చేసిన వంచనను గుర్తు పెట్టుకోండి
- మంత్రిగా ఉండి కూడా ఆమె సొంత మండలమైన రామగిరికి 400 ఇళ్లు తీసుకురాలేక పోయారు.. నేను 4500 ఇళ్లు తీసుకొచ్చా
- వైఎస్ఆర్ ఆసరా కార్యక్రమంలో ఎమ్మెల్యే తోపుదుర్తిప్రకాష్‌రెడ్డి



చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి

**చెన్నేకొత్తపల్లి, జనవరి 25 ప్రభాతవార్త**

రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన మాటప్రకారం బకాయిలు మొత్ ం చెల్లించిన గొప్ప మనసున్న వ్యక్తి మన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని అన్నారు. రాష్ట్రంలో 20 లక్షల మంది డ్వాక్రా రుణాలు జగనన్నే కడుతున్నాడు. 2014లో చంద్రబాబు అధికారంలోకి వచ్చే రోజుకు రాష్ట్రంలో 14వేల కోట్లు డ్వాక్రా అప్పులుండేవి. సంపూర్ణ రుణమాఫీ చేస్తామని, ఎవరూ పైసా కూడా బా ్యంకుకు కట్టొద్దనే చంద్రబాబు మాటలు నమ్మిరాష్ట్రంలోని డ్వాక్రా మహిళలు రుణాలు చెల్లించలేదు. ఇచ్చిన మాట ప్రకారం చంద్రబాబు ఆ రుణాలు మాఫీ చేయలేదు. కనీసం వాటికి వడ్డీ కూడా చెల్లించలేదు. అదే 14వేల కోట్లు అప్పు ఈ రోజు 25,500 కోట్లు అయింది. ఈ మ ఒత్తం జగనన్నే చెల్లించాడు. అప్పులు మాఫీ చేస్తానని అధికారంలోకి వచ్చిన పెద్ద మనిషి మోసం చేస్తే.. ఇచ్చిన మాట ప్రకారం బకాయిలు మొత ం చెల్లించిన గొప్ప వ్యక్తి జగనన్న అని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తిప్రకాష్‌రెడ్డి అన్నారు. గురువారం చెన్నేకొత్తపల్లి మండలంలో వైఎస్ఆర్ ఆసరా కార్యక్రమాలు నిర్వహించారు. చెన్నేకొత్తపల్లి, నాగసముదరం గ్రామాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండల వ్యాప్తంగా 9291 మంది పొదుపు సంఘాల సభ్యులకు నాల్గో విడతలో మిగతా 4లో...



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి

# ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

**పుట్టపర్తిరూరల్,జనవరి 25, ప్రభాతవార్త**

18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు పొంది, 100 శాతం ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు పిలుపునిచ్చారు. గురువారం మున్సిపాలిటీ పరిధిలోని ఎనుములపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 14వ జాతీయ ఓట్ల దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినజిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, 1950వ సంవత ్సరంలో ఎన్నికల సంఘం ఏర్పాటు అయ్యిందని, 2011 నంఉడి ప్రతి యేడాది జనవరి 25న జాతీయ ఓటు దినోత్సవంగా నిర్వహిస్తున్నామన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి ఒక్క ఓటరు కుల, మత, ధనములను చూడకుండా 100 శాతం ఓటు హక్కును వినియోగించుకుంటే మనం కోరుకున్న ప్రభుత్వం ఏర్పాటు అవుతుందని, గత సార్వత్రిక ఎన్నికల్లో జిల్లాలో 82 శాతం మంది మాత్రమే ఓటు హక్కు వినియోగించుకున్నారన్నారు. రాబోయే కాలంలో ప్రతి ఒక్కరూ 100శాతం ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓ భాగ్యరేఖ, శివరంగ ప్రసాద్, తహశీల్దార్ నవీన్‌కుమార్, ఎన్నికల అధికారులు మైనుద్దీన్, నరసింహులు, వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులు కాంగ్రెస్ గంగాధర్, సిపిఎం పైపల్లి గంగాధర్, సిపిఐ ఆంజనేయులు, వైఎస్ఆర్‌సిపి శ్రీనివాస్‌నాయక్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# చంద్రబాబు పర్యటనకు చకచకా కొనసాగుతున్న ఏర్పాట్లు..!

**- 'రా కదలిరా' సభా వేదిక, హెలిప్యాడ్ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ - క్షేత్రస్థాయిలో పనులు పరిశీలించిన గుంతకల్లు డీఎస్పీ, ఆర్డీఓ**

**ఉరవకొండ, జనవరి 25 ప్రభాతవార్త**

ఈనెల 27న మాజీ ముఖ్యమంత్రి, రాష్ట్ర ప్రతిపక్షనేత, టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు ఉరవకొండ పర్యటనకు వస్తున్న సందర్భంగా చకచకా ఏర్పాట్లు జరుగుతున్నాయి. పట్టణ శివారు అనంతపురం-బళ్లారి 42వ నంబర్ జాతీయ రహదారి పక్కన 'రా కదలిరా' సభా వేదిక, ఎదురుగా భారత్ పెట్రోల్ బంకు పక్కన హెలిప్యాడ్ నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. సాయంత్రం ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మెన్ పయ్యావుల కేశవ్ ఏర్పాట్లను ఆర్డీఓ శ్రీనివాసులురెడ్డి, తహశీల్దార్ శ్రీధరమూర్తి, ఆర్అండ్‌బీ ఈఈ విజయభాస్కర్‌రెడ్డి, డీఈఈ కాటమయ్య, ఏఈ కావ్య, టీడీపీ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ అశోక్ తదితరులతో కలిసి పరిశీలించారు. ఉదయం గుంతకల్లు డీఎస్పీ నరసింగప్ప సిబ్బందితో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. ఎన్నికలకు ముందు జరుగుతున్న బహిరంగ సభను దిగ్విజయం చేయడానికిగాను ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ గత రెండు రోజులుగా దగ్గరుండి ఏర్పాట్లు చేయిస్తున్నారు. నియోజకవర్గంలోని ఐదు మండలాల నుండే కాకుండా దగ్గరలోని ఇతర మండలాల నుండి కూడా పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలు భారీగా తరలివస్తారన్న అంచనాలతో ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయిస్తున్నారు. ఇదిలా ఉండగా ఈనెల 23న రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ఆసరా కార్యక్రమంలో పాల్గొనడానికి ఉరవకొండకు వచ్చిన సందర్భంగా ఏర్పాటు చేసిన సభా వేదిక ప్రాతంలో చంద్రబాబు పర్యటనకు హెలిప్యాడ్‌ను, సభా వేదికకు ఎదురుగా పార్కింగ్ కోసం వినియోగించిన స్థలంలో బహిరంగ సభ నిర్వహణకు వేదికను ఏర్పాటు చేస్తుండటం విశేషంగా చెప్పాలి. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా నాయకులు శ్రీధర్‌చౌదరి, స్థానిక నాయకులు యర్రగుంట్ల వెంకటేష్, నెట్టం రాంబాబు, సుభాష్ చంద్రబోస్ తదితరులు ఉన్నారు.



ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్



హెలిప్యాడ్ స్థలాన్ని పరిశీలిస్తున్న గుంతకల్లు డీఎస్పీ యు.నరసింగప్ప

**చరిత్రలో నిలిచిపోయేలా రా కదలిరా సభ:**

చరిత్రలో నిలిచిపోయేలా నారా చంద్రబాబునాయుడు రా కదలిరా సభ జరుగనుందని ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మెన్ పయ్యావుల కేశవ్ తెలిపారు. ఏర్పాట్లు పరిశీలించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి పార్లమెంటు నియోజకవర్గంలో లక్ష మందిలో చంద్రబాబు రా కదలిరా సభలు నిర్వహిస్తోందన్నారు. అందులో భాగంగా ఈనెల 27న సాయంత్రం ఉరవకొండలో భారీ సభ జరుగుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాల నుండి ప్రజలు చంద్రబాబు రా కదలిరా పిలుపునందుకొని స్వచ్ఛంధంగా తరలిరావడానికి సంసిద్ధత వ్యక్తం చేస్తూ తమకు ఫోన్ చేస్తూ రవాణా ఏర్పాట్లు చేయాలని కోరుతున్నారన్నారు. ఉరవకొండ సభ చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు.

## ఎంపి రంగయ్యను సన్మానించిన నేతలు

కళ్యాణదుర్గం టౌన్, జనవరి 25 ప్రభాతవార్త


ఎంపిని సన్మానిస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గంలో యంపి రంగయ్య వ్యాంప్ (సరోజ కాంపౌండ్) కార్యాలయంలో జడ్పిటిసి ప్రభావతి, బ్రహ్మసముద్రం సింగిల్ విండో అధ్యక్షుడు రామాంజినేయులు, వీరశైవ లింగాయత్ కార్పోరేషన్ డైరెక్టర్ ప్రసాద్‌రెడ్డి, గుండిగానీ పల్లె అశోక్‌రెడ్డి, వైఎస ఆర్‌సిపి మండల నాయకులు, ఆయన్ను, మద్దిలేటి రాజు తదితరులు మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు.

## టిడిపి సీనియర్‌నాయకుడి భౌతిక కాయానికి నివాళులు


నివాళులు అర్పిస్తున్న హనుమంతరాయ చౌదరి

కళ్యాణదుర్గం టౌన్, జనవరి 25 ప్రభాతవార్త : మండలంలోని ఎర్రంపల్లి గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు చల్లా ఉపేంద్రప్ప, గొల్ల తిప్పమ్మ, అనారోగ్య కారణంతో స్వర్గస్తులయ్యారు. వారి భౌతిక కాయానికి టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ శాసనసభ్యులు ఉన్నం హనుమంతరాయచౌదరి పూలమాలవేసి నివాళులు అర్పించారు.

## ఇళ్ల ప్రారంభోత్సవ కార్యక్రమం

శెట్టూరు, జనవరి 25 ప్రభాతవార్త


మాట్లాడుతున్న స్పెయిన్ దేశస్తులు

మండలంలోని లింగదీర్లపల్లి గ్రామంలో ఆర్‌డిటి సంస్థ ఆర్థిక సహాయంతో నిర్మించిన 21 ఇండ్లను 30 మంది స్పానిష్ మిత్ర బృందం చేత ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హ్యాబిటేట్ సెక్టార్ డైరెక్టర్ గృహ సంబంధిత (హ్యాబిటేట్ సెక్టార్ డైరెక్టర్) డైరెక్టర్ రాజశేఖర్‌రెడ్డి హాజరు కావడం జరిగింది. ఆయన మాట్లాడుతూ.. 50 సంవత్సరాల కాలంలో సంస్థ 86,000 ఇండ్లను నిర్మించడం జరిగింది. ఈ కార్యక్రమం ద్వారా ఎన్ని వేల మంది లబ్ది పొందారు అని తేలిపారు. ప్రతి బక్కరికల ఇల్లు అది ఆర్డఇటి నెరవేరుస్తుంది. అలాగే విద్యాపరంగా పిల్లల అభివృద్ధికి సంస్థలో ఏర్పాటు అందిస్తున్నది అని తెల్పారు. స్పెయిన్ దేశస్తులు మాట్లాడుతూ.. సంస్థ ద్వారా ఎంతో మంది పేదలకు సహాయం అందివ్వడం చాలా సంతోషంగా ఉంది. మేము ఎప్పుడూ సహాయం చేస్తుంటామని మీరు పిల్లలను బాగా చదివించి మంచి స్థాయికి తీసుకొని వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎటిఎల్ బాషా, ఎస్‌టిఎల్ నారాయణస్వామి, టిటిఎం నాగభూషణ సంస్థ సిబ్బంది ఓబులేసు, గోపి, సుభాష్, రామకృష్ణ, మల్లోబన్న, చెన్నరాయుడు, గ్రామలీడర్లు, శివకుమార్, మల్లేష్, బాబు, గ్రామ ప్రజలు పాల్గొని విజయవంతం చేశారు.

## బీసిల అభివృద్ధి టిడిపితోనే సాధ్యం

**- టిడిపి నియోజకవర్గ ఇంచార్జ్ ఉమామహేశ్వర్ నాయుడు**

కంబదూరు,జనవరి 25,ప్రభాతవార్త:


సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం


సమావేశానికి తరలివెళుతున్న దృశ్యం

బీసిల అభివృద్ధి టిడిపితోనే సాధ్యమని కళ్యాణదుర్గం టిడిపి ఇంచార్జ్ మాదినేని ఉమామహేశ్వర్ నాయుడు అన్నారు. కంబదూరు మండల కేంద్రంలో గురువారం జయహో బీసి సభలో బీసి సెల్ జిల్లా అధ్యక్షులు క్రిష్ణయ్య అధ్యక్షతన ఆర్టిసా బస్టాండ్ సమీపంలో నిర్వహించారు.ఈ సభకు ముఖ్య అతిదులుగా సాకేం తిక విద్యాశాఖ ఉమ్మడి రాష్ట్రాల మంత్రి పురుసరత్నం కళ్యాణదుర్గం నియోజకవర్గ పరిశీలకుడు నాగేశ్వరరావు గారు జిల్లా బీసి నాయకులు ప్రముఖులు హాజరయ్యారు.ఈ సందర్భంగా టిడిపి నాయకులు బైక్ ర్యాలీతో ఉమామహేశ్వర నాయుడుకు ఘన స్వాగతం పలికారు.అంతకు ముందు గ్రామంలో భారి ఊరేగింపుతో వస్తు ఎన్టీఆర్ విగ్రహానికి శ్రీక్రిష్ణదేవరాయల విగ్రహానికి అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేశారు.ఈ సందర్భంగా టిడిపి ఇంచార్జ్ ఉమామహేశ్వర్‌నాయుడు మాట్లాడుతూ వైసిపిప్రభుత్వం అడ్డదారులలో అక్రమంగా చంద్రబాబు నాయుడును అరెస్టు చేసి 53 రోజుల పాటు జైల్లో పెట్టించారన్నారు.కాని జైల్లో ఉన్నతమాత్రం చంద్రబాబు నాయుడుకు ఏమాత్రం గౌరవం తగ్గలేదని మరింత రెంట్టిపు ఆధరణ పెరిగిందన్నారు. చంద్రబాబు నాయుడు హయాంలో బీసిలకు రాజ్యాదికారం కల్పించడమే కాకుండా 5ఏళ్ల పాలనలో సూమారు 75వేల కోట్లు బీసిల సంక్షేమానికే కర్చు పెట్టారన్నారు.బీసిల రక్షణ చట్టం వచ్చి బీసిల అభ్యున్నతి నిరంతరం కృషి చేసిన ఘనత చంద్రబాబు నాయుడుకే దక్కిందన్నారు.ఎమ్మెల్యేలు వచ్చే 80 రోజుల పాటు మనమందరం సమిష్టిగా కృషి చేసి సిఎంగా చంద్రబాబు నాయుడును గెలించుకుందాం అంటూ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో చేనేతసంఘం నాయకులు పోతులలక్ష్మినరసింహులు,బీసిసంఘం నాయకులు బ్యాళ్ల నాగేంద్ర,వాల్మీకి నాయకులు పెద్దన్న,కురువ సంఘం నాయకులు నారాయణస్వామి,లింగసురేంద్ర,మండల ప్రధానకార్యదర్శిపోలారవు ఆనంద్ మరియు మండల టిడిపి నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బహుజన రాజ్యాధికార సభను జయప్రదం చేయండి...

రాయదుర్గం, జనవరి 25 ప్రభాతవార్త:


విలేఖర్లతో మాట్లాడుతున్న బిఎస్‌పి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి

ఈ నెల 26వ తేదీన పట్టణంలో తేరు బజారు వద్ద ఏర్పాటు చేస్తున్న బహుజన రాజ్యాధికార సభను జయప్రదం చేయాలని బహుజన సమాజ్ పార్టీ రాయదుర్గం ఎమ్మెల్యే అభ్యర్థి చిందనూరు నాగరాజు పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలోని భంభంస్వామి లేవుట్ సమీపాన బహుజనసమాజ్‌పార్టీ(బిఎస్‌పి) నూతన కార్యాలయాన్ని ఆయన రిబ్బన్‌కట్‌చేసి ప్రారంబించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ సభకు రాష్ట్ర అధ్యక్షులు, జాతీయ కోఆర్డీనేట్, జిల్లా అధ్యక్షులు, కార్యదర్శులు, బిఎస్‌పి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారని పేర్కొన్నారు. రాజ్యాధికారాన్ని బహుజనులకు అందించడమే తమ పార్టీ సిద్ధాంతమన్నారు. రాజ్యాంగాన్ని అమలు చేయడమే తమ పార్టీ లక్ష్యమని, ప్రస్తుతం ఉన్న పార్టీలు సీఎంగా బహుజనులకు దమ్ము ధైర్యం ఉంటే కేటాయించగలరా అంటూ ప్రశ్నించారు. రాష్ట్రంలో కుటుంబ పాలనకు స్వస్తి పలకాలన్నారు. రెడ్డి, కమ్మ పాలనకు ప్రజలు చరమగీతం పాడి బహుజన సమాజ్ పార్టీని ఆశీర్వదించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఎస్‌పి పట్టణ అధ్యక్షుడు ఉలిగప్ప, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న దీపిక

హిందూపురం టౌన్, జనవరి 25 ప్రభాతవార్త


వృద్ధురాలితో మాట్లాడుతున్న దీపిక

హిందూపురం వైసిపి నియోజకవర్గం సమన్వయకర్త దీపిక మానవత్వం చాటుకున్నారు. గురువారం హిందూపురం మున్సిపాలిటీల పరిధిలోని 16వవార్డులో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పర్యటిస్తున్న సందర్భంగా రోడ్డు పక్కన ఓ వృద్ధురాలు పడి వుండడాన్ని గమనించిన దీపిక వెళ్లి ఆమెను పలకరించింది. అనంతరం 108 వాహనం ద్వారా ప్రభుత్వాసుపత్రికి తరలించి వైద్యం అందించారు. దీంతో పాటు వృద్ధురాలికి కొత్త బట్టలు కొనిచ్చి అనాధాశ్రమం నిర్వాహకులతో మాట్లాడి ఆమెను ఆశ్రమానికి పంపించారు.

## రేపు పూర్వ విద్యార్థుల సమ్మేళనం

హిందూపురం టౌన్, జనవరి 25 ప్రభాతవార్త


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న పూర్వ విద్యార్థులు

ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా వున్న సరస్వతి విద్యా మందిరం పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం శనివారం హిందూపురం పట్టణంలోని బెంగుళూరురోడ్డులో వున్న ఆర్‌కె ఫంక్షన్‌హాల్‌లో నిర్వహిస్తున్నట్లు సరస్వతి విద్యామందిరం పూర్వ విద్యార్థి పరిషత్ సభ్యులు తెలిపారు. గురువారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రేపు జరిగే పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనానికి శ్రీపీఠం కాకినాడకు చెందిన శ్రీపరిపూర్ణానంద స్వామితో పాటు పలువురు ముఖ్యఅతిథులుగా హాజరవుతారని కావునా సరస్వతి విద్యా మందిరంలో చదివిన పూర్వ విద్యార్థులు ఈ ఆత్మీయ సమ్మేళనానికి హాజరు కావాలని వారు కోరారు. ఈ సమావేశంలో సరస్వతి విద్యామందిరం పూర్వ విద్యార్థి పరిషత్ ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు బద్రినాథ్, రవి, చంద్రమోహన్, మార్కండేయులు, నరేంద్ర, నరసింహమూర్తి, లక్ష్మినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు వినియోగంపై యువత ముందుండాలి

హిందూపురం టౌన్, జనవరి 25 ప్రభాతవార్త



మాట్లాడుతున్న రమేష్‌రెడ్డి

ఓటు హక్కు వినియోగంలో యువత ముందుండాలని మినిస్ట్రీ ఆఫ్ అగ్రికల్చర్ సెంట్రల్ సీడ్ డైరెక్టర్ రమేష్‌రెడ్డి అన్నారు. గురువారం జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా పట్టణంలోని సప్తగిరి బాల యేసు కళాశాలలో బిజెవైఎం జిల్లా అధ్యక్షులు రవితేజరెడ్డి ఆధ్వర్యంలో ఓటరు సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్యఅతిథిగా రమేష్‌రెడ్డి విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ భవిష్యత్తు మార్చే శక్తి యువతకు మాత్రమే వుందని ప్రధాని నరేంద్రమోడి భారతదేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి వైపు నడిపిస్తున్నారన్నారు. అనంతరం భారతదేశ ప్రధాని నరేంద్రమోడి ప్రసంగాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించారు. ఈ కార్యక్రమంలో బాలగోపాల్, నారాయణస్వామి, మారుతి, శిరీష, సునీల్, తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ధర్నా

హిందూపురం, జనవరి 25 ప్రభాతవార్త


తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేస్తున్న దృశ్యం

మండల వ్యాప్తంగా ఇళ్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని గురువారం వ్యవసాయ కార్మిక సంఘం కెవిపిఎస్ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఉపాధ్యక్షుడు బాబావలి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందూపురం ప్రాంతంలో గత 25 సంవత్సరాలుగా ఇళ్లులేని నిరుపేదలు ఎంతో మంది వున్నారని రాష్ట్ర వ్యాప్తంగా జగనన్న కాలనీల్లో ఇళ్ల కేటాయింపులో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. వారం రోజుల వ్యవధిలో ప్రభుత్వం స్థలం గుర్తించి మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. లేని యెడల ప్రభుత్వ స్థలం మేమే గుర్తించుకుని ఎర్ర జెండాలు నాటి స్వాధీనం చేసుకుంటామని హెచ్చరించారు. అనంతరం తహశీల్దార్ స్వర్ణలతకు వినతిపత్రాన్ని అందచేశారు.

## 16వవార్డులో గడపగడపకు

హిందూపురం, జనవరి 25 ప్రభాతవార్త


పథకాలను వివరిస్తున్న దీపిక

హిందూపురం మున్సిపాలిటీలోని 16వవార్డు రహమత్‌పురంలో గురువారం హిందూపురం వైసిపి నియోజకవర్గం సమన్వయకర్త దీపిక గడపగడపకుమన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె వార్డులో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించారు. స్థానికులతో సమస్యలను అడిగి తెలుసుకుని వాటిని పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ప్రమోద్‌కుమార్, మార్కెట్‌యార్డుచైర్మన్ ఫిర్దోస్ ఖలీల్, మున్సిపల్‌చైర్‌పర్సన్ ఇంద్రజ, కౌన్సిలర్లు శివ, షాజియా, ఆసిఫ్, నాగేంద్రబాబు, తదితరులు పాల్గొన్నారు.

## 28న అనంతపురంలో షర్మిల పర్యటన

హిందూపురం టౌన్, జనవరి 25 ప్రభాతవార్త


సమావేశంలో మాట్లాడుతున్న శైలజానాథ్

ఈ నెల 28వతేదీన ఏపి పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అనంతపురంలో పర్యటించనున్నట్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. షర్మిల పర్యటన సందర్భంగా గురువారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ నాయకులు, మాజీ మంత్రి శైలజానాథ్, డిసిసి అధ్యక్షులు సుధాకర్, తదితరులు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వైఎస్ షర్మిల నేతృత్వంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పుంజుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అదేవిధంగా షర్మిల పర్యటనకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో హాజరైన విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పిసిసి ఉపాధ్యక్షులు కెటి శ్రీధర్, జనరల్ సెక్రటరీ బాలాజీమనోహర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఓటు హక్కు ప్రతి పౌరుడి బాధ్యత....

డి.హీరేహాళ్, జనవరి 25 ప్రభాతవార్త:


ఓటు హక్కును వినియోగం పై ప్రతిజ్ఞ

ఓటు హక్కు వినియోగించుకోవడం ప్రతి పౌరుడి బాధ్యతఅని డిప్యూటి తహసీల్దార్ బసవకుమార్ తెలిపారు. గురువారం డి.హీరేహాళ్ మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయం ఆవరణలో జాతీయ ఓటర్ల దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18సంవత్సరాల నిండిన ప్రతి పౌరుడు ఓటు నమోదుకు అరఖ్హులని ఈ వయస్సు వారందరూ ఓటు పొందాలని ఆయన సూచించారు. ఓటు మీ బాధ్యతలని మీ బాధ్యతని ఓటు మీ హక్కు మీ వాక్కు అని మీ ఓటు అవినీతి పై వటు అభివృద్ధికి నిదర్శనమని మీ చూపుడు వేళ్ల ఓటుతో తలరాతను మార్చగలిగే శక్తి ఒక్క మీ ఓటుకు మాత్రమే ఉందన్నారు. ఓటు హక్కును సద్వినియోగం చేసుకుంటామని రెవెన్యూ ఆవరణలో ఆయన జాతీయ ఓటు హక్కు దినోత్సవం పురస్కరించుకొని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో విఆర్‌ఓలు, రెవెన్యూ సిబ్బంది, సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిటిసి సలహాదారుడు గోవిందు తదితరులు పాల్గొన్నారు.

## భారతదేశ అభివృద్ధి నరేంద్రమోడితోనే సాధ్యం

**- బీజేపి అసెంబ్లి ఇంచార్జ్ ముప్పురి దేవరాజు**

**ఆధ్వర్యంలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర**

కంబదూరు,జనవరి 25,ప్రభాతవార్త:



సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం


క్యాలెండర్‌ను అవిష్కరిస్తున్న దృశ్యం

భారతదేశ అభివృద్ధి ప్రధాన మంత్రి నరేంద్ర మోడితోనే సాధ్యం అని కళ్యాణదుర్గ బీజేపి అసెంబ్లి ఇంచార్జ్ ముప్పురి దేవరాజు పెర్కొన్నారు. గురువారం కంబదూరు మండలం పాల్లురు,గోల్లపల్లి గ్రామంలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ లక్ష్మిదేవి,రామాంజనేయులు ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా కళ్యాణదుర్గం బీజేపి అసెంబ్లి ఇంచార్జ్ దేవరాజు మాట్లాడుతూ నరేంద్రమోడి ఆధ్వర్యంలో కేంద్ర ప్రభు త్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాల అభివృద్ధి వాటి అమలను ప్రజల్లోకి తీసుకువెళ్లడం వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ముఖ్య ఉద్దేశమన్నారు.ప్రత్యేకంగా ఆ ప్రత్యేక సభలను ఏర్పాటు చేసి కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాల గురించి లబ్దిదారులకు వివరించారు. నరేంద్ర మోడి హయాంలో ప్రధాన మంత్రి గరిబ్ కళ్యాణ్ యోజన,పిఎం కిసాన్,ప్రధాన మంత్రి అవాస్ యోజన,ప్రధాన మంత్రి కౌసల్య యోజన, ఉజ్వల యోజన పథకం అలాంటి ఎన్నో పథకాలు బడుగు,బలహీల వర్గాల జావితాలలో వెలుగులు నింపాయని అన్నారు.అనంతరం వికసిత్ భారత్ సంకల్ప యాత్ర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో బీజేపి మండల అధ్యక్షుడు బిల్లే గోపాల్,ఎంపిడిఓ సుధాకర్‌రాజు,వైద్యదికారి ప్రసన్న కుమార్,రెవెన్యూ అధికారి విజయలక్ష్మి,వైద్య సిబ్బంది సత్యనారాయణ, నారాయణస్వామి, బ్యాంక్ అధికారి విజయ్‌కుమార్,అంగన్వాడి సూపర్‌వైజర్ పద్మాజ,వ్యవసాయ శాఖ అధికారులు,జల జీవన్ మిషన్ అధికారులు,బీజేపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఉరవకొండలో జరుగు రా.. కదలిరా... బహిరంగ సభను విజయవంతం చేయండి... మాజీ మంత్రి కాలవ

కణేకల్లు, జనవరి 25 ప్రభాతవార్త:


సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి కాలవ

మండల కేంద్రం నందు సాయంత్రం ఐదు గంటలకు కణేకల్లు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు అన్నపూర్ణ రైస్ మిల్ నందు మాజీ మంత్రి, టిడిపి పోలిట్‌బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు అధ్యక్షతన మండల సమన్వయ కమిటి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ పోలిట్‌బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ ఈ నెల 27వ తేదీన జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఉరవకొండ పట్టణం నందు రా.. కదలిరా... బహిరంగ సభ జరుగుతుందన్నారు. ఈ సభకు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నారాచంద్రబాబునాయుడు మరియు తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు హాజరుకానున్నారని, కావున ఈ సభకు కణేకల్లు మండలం నుండి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలని, దానికి సంబందించిన అన్ని ఏర్పాట్లు చేయాలని, మండలం తరుపున 3వేల మందికి పైగా తెలుగు తమ్ముళ్లు వచ్చి ఈ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ లాలెప్ప, కణేకల్లు క్రాస్ రైస్‌మిల్ ఆనంద్‌రాజు, రైస్‌మిల్ చంద్ర, కళేకుర్తి సుదర్శన్, మాల్యం నిసర్, హనుమాపురం సర్పంచ్ జిన్నాబాబు, హనుమాపురం ఎంపిటిసి మరియు మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల అభ్యున్నతి చంద్రబాబుతోనే సాధ్యం

**- మాజీ శాసనసభ్యులు ఉన్నం హనుమంతరాయ చౌదరి**

కుందుర్పి, జనవరి 25 ప్రభాతవార్త

చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రంలో మహిళలకు భద్రత ఉన్నం వరలక్ష్మి పేర్కొన్నారు. అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గం కుందుర్పి మండల పరిధిలోని మందలపల్లి, జానంపల్లి గ్రామంల్లో తెలుగుదేశం పార్టీ ప్రకటించిన భవిష్యత్తు గ్యారెంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకెల్లడంలో భాగంగా మాజీ శాసనసభ్యులు ఉన్నం హనుమంతరాయచౌదరి, ఉన్నం మారుతి చౌదరి భార్య వరలక్ష్మి, చిరులు పంచుతూ టిడిపి నాయకులు విస్తృత ప్రచారం నిర్వహించారు. అనంతరం ఉన్నం వరలక్ష్మి ప్రతి ఇంటికి వెళ్లి అందరితో మమేకమవుతూ వయోభారంతో ఉన్న వారికి పెన్షన్ దూరం, డిగ్రీలు తీసుకున్న యువతకు ఉద్యోగ ప్రకటనలు రాక నిరుత్సాహంలో వాళ్లకు భరోసా, ఫీజుల భారం, వృద్ధాప్యంలో ఆర్థిక ఆసరా కరువు, మహిళలకు అందని ప్రోత్సాహం, వీటన్నింటినీ మరచి ఈ వైకాపా పాలనకు చరమ గీతం పాడాలంటే మనం చంద్రబాబు నాయుడిని ముఖ్యమంత్రి చేసుకోవాలని ఆయన ముఖ్యమంత్రి అయిన వెంటనే జూన్ నెల నుంచి భవిష్యత్ గ్యారెంటీ భాగంగా సూపర్ సిక్స్ పథకాలతోపాటు యువకులకు ఉద్యోగాలు సైతం కల్పిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు తదితరులు పాల్గొన్నారు.


బాబుషూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

## మద్యం తరలిస్తూ పట్టుబడ్డ పంచాయతీ కార్యదర్శి

చిలమత్తూరు, జనవరి 25 ప్రభాతవార్త

కర్ణాటకలోని బాగేపల్లి నుండి తాగేందుకు 6 మద్యం బాటిళ్లను ఓమిని వాహనంలో తరలిస్తూ పోలీసులు, సెబ్ అధికారులకు మండలానికి చెందిన ఓ పంచాయతీ కార్యదర్శి తనిఖీల్లో పట్టుబడ్డాడు. పక్కా సమాచారంతో ఓమినిని ఎక్సైజ్ పోలీసులు తనిఖీ చేయగా అందులో భోజనం ప్యాకెట్లు, 6 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి వాహనంతో పాటు మద్యం బాటిళ్లను సీజ్ చేశారు.

## వైఎస్ఆర్‌సిపి నుంచి టిడిపిలోకి

బెలుగుప్ప, జనవరి 25 ప్రభాతవార్త


పయ్యావుల శ్రీనివాసులు ఆధ్వర్యంలో కండువా కప్పుకున్న వైకాపా నాయకులు

మండల కేంద్రంలో వైఎస్ఆర్‌సిపికి చెందిన 25 కుటుంబాలు కురుబ కులస్తులు గురువారం అనంతపురం పట్టణంలోని పయ్యావుల కేశవ అన్న పయ్యావుల శ్రీనివాసులు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా తెలుగుదేశంలోకి చేరుతున్నవారు మాట్లాడుతూ.. ఉరవకొండ నియోజకవర్గానికి పయ్యావుల కేశవ్ ఎమ్మెల్యేగా ఉంటే ఐదు మండలాలు బాగుపడుతాయని మండలంలో ఉండే వారికి తనసొంతభూమిని ఇవ్వడం ఎంతోఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. అనంతరం తెలుగుదేశం అనంతపురం జిల్లా ఎంపి టికెట్టు రాజహంస శ్రీనివాసులుకు ఇవ్వాలని వారు పయ్యావుల శ్రీనివాసులకు విన్నవించారు. ఈ కార్యక్రమంలో కురువ కులస్తులు పాల్గొన్నారు.

## తగ్గించిన క్వాంటం పింఛన్‌ను పునరుద్ధరించాలి

కొత్తచెరువు,జనవరి 25, ప్రభాతవార్త


తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న పెన్షనర్లు

రాష్ట్ర ప్రభుత్వం పెన్షనర్ల సంఘం ఆదేశాల మేరకు సత్యసాయి జిల్లా తాలూకా యూనిట్ ఆధ్వర్యంలో తమ హక్కుల సాధనకై గురువారం తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అధ్యక్షులు బి.రామకృష్ణయ్య మాట్లాడుతూ, తగ్గించిన క్వాంటం పెన్షన్ 70 సంవత్సరాలు 10శాతం , 75 సంవత్సరాలకు 15 శాతం పునర్దరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే డిఎ బకాయిలు అన్ని రకాల వ్యాధులకు హెల్త్ కార్డులు మంజూరు చేయాలని, మెడికల రీఎంబర్స్ మెంట్ మొత్తం 2 లక్షలు నుండి 5 లక్షలకు పెంచాలన్నారు. 12వ పిఆర్‌సి బకాయిలను వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్ల సంఘం కార్యదర్శి నాగరాజున శెట్టి, కోశాధికారి ఆర్.ఆంజనేయులు, ఆర్గనైజింగ్ కార్యదర్శి టి.రామప్ప, గఫూర్‌సాబ్, బి.శివయ్య,బి.వెంకటరత్నం, ఓబిరెడ్డి ఈశ్వరప్ప, ఆదినారాయణ, పుట్టపర్తి, బుక్కపట్నం, కొత్తచెరువు మండలాల పెన్షనర్లు పాల్గొన్నారు.

## ఓటే ఒక వజ్రాయుధం -డిఇఓ

కొత్తచెరువు,జనవరి 25, ప్రభాతవార్త


ప్రతిజ్ఞ చేయిస్తున్న డిఇఓ మీనాక్షి

ప్రజాస్వామ్య దేశంలో ఓటే ఒక వజ్రాయుధమని ప్రతి ఒక్కరూ నిష్పక్షపాతంగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని శ్రీసత్యసాయి జిల్లా డిఇఓ మీనాక్షి తెలియజేశారు. గురువారం తమ ఓటు హక్కును వనిఇయోగించుకోవాలని శ్రీసత్యసాయి జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో డిఇఓ తమసిబ్బందితోకలసి 14వజాతీయఓటర్ల దినోత్సవంను నిర్వహించారు. ఈ సందర్భంగా సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. డిఇఓ మాట్లాడుతూ, 18 సంవత్సరాలునిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఓటు ముక్కు నమోదు చేసుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో ఎడిలు నాగరాజు, రామకృష్ణ, లాజర్, సూపరింటెండెంట్లు, డిఇఓ ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీసత్యసాయి గిరి ప్రదక్షిణ

పుట్టపర్తిరూరల్,జనవరి 25, ప్రభాతవార్త


గిరి ప్రదక్షిణ నిర్వహిస్తున్న దృశ్యం

ఆనవాయితీలో భాగంగా గురువారం పౌర్ణమి సందర్భంగా శ్రీసత్యసాయి భక్తులు పెద్దసంఖ్యలో గిరి ప్రదక్షిణ నిర్వహించారు. స్థానిక గణేష్ గేట్ వద్ద శ్రీసత్యసాయి రథంకు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రత్యేక దీపాలతో గిరి ప్రదక్షిణలో పాల్గొన్నారు. సాయి నామస్మరణతో ఎనుములపల్లి గణేష్ సర్కిల్, కమ్మవారిపల్లి సర్కిల్, సత్యసాయి జన్మస్థలం శివాలయం మీదుగా ఎద్దులకొండ గిరులను చుట్టూ 8 కిలో మీటర్ల మేర ఈ గిరి ప్రదక్షిణ కొనసాగింది. అనంతరం మహా మంగళహారతితో కార్యక్రమం ముగిసింది. పెద్ద సంక్యలో దేశవిదేశీయులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలంటూ డిఆర్‌డిఏ ఉద్యోగుల సమ్మె

పుట్టపర్తిటౌన్, జనవరి 25, ప్రభాతవార్త


డిఆర్‌ఓకు వినతిపత్రం సమర్పిస్తున్న దృశ్యం

తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలంటూ డిఆర్‌డిఏ, వైకెపి, సెర్ప్, జెఏసి నాయకులు సమ్మెచేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో డిఆర్‌ఓ కొండయ్యకు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రంను గురువారం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, డిఆర్‌డిఏలో పనిచేస్తున్న ఉద్యోగులు తమ సమస్యలు పరిష్కరించని పక్షంలో సమ్మె తీవ్రం చేస్తామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు సమస్యలు పరిష్కరించాలని వారు కోరారు. ఇందులో భాగంగా డిఆర్‌డిఏ కార్యాలయంవెనుక ఉన్న భవనంలో సమావేశం నిర్వహించి భవిష్యత్ కార్యాచరణపైచర్చించినట్లు తెలిపారు. వాస్తవానికి నేటి నుండే సమ్మె చేపడుతున్నట్లు నిన్నటిరోజే ప్రకటించామని, కొన్ని అనివార్య కారణాల వల్ల మరోసారి కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించి తమ సమ్మెపై చర్చించుకొని కార్యాచరణ నిర్ణయించామన్నారు. ఈ కార్యక్రమంలో జెఏసికన్వీనర్ రామేశ్వర్ రెడ్డి, కో కన్వీనర్లు రామ్మోహన్, శంకర, గోపాల్, ఎపిఎంలు రమణప్ప, వెంకటనారాయణ, శివమ్మ, సిసిలు లక్ష్మన్న, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

04ATP25_04ATP25.qxd 25-01-2024 PM 11:29 Page 1



# కార్యకర్తలే వైకాపాకు పట్టుకొమ్మలు ఎంపి తలారి రంగయ్య


కార్యకర్తలతో మాట్లాడుతున్న ఎంపి తలారి రంగయ్య

బ్రహ్మసముద్రం జనవరి 25 ప్రభాతవార్త,
కార్యకర్తలే వైకాపా పార్టీకి పట్టుకొమ్మలు అని ఎంపి,కళ్యాణదుర్గం వైకాపా సమన్వయకర్త తలారి రంగయ్య అన్నారు.పంచాయితీల వారిగా కార్యకర్తల సమన్వయ సమావేశంలో భాగంగా మండలంలోని కుర్లగుండ,తీటకల్లు, యనకల్లు, రాయలప్పదొడ్డి,బొమ్మగానిపల్లి, కన్నేపల్లి,భైరసముద్రం, అజ్జయ్య దొడ్డి, నాగిరెడ్డిపల్లి, పిల్లలపల్లి,ముప్పలకుంట గ్రామాలలోని వైకాపా కార్యకర్తల సమన్వయ సమావేశంకు హాజరైన ఎంపి తలారి రంగయ్యకు కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు, కార్యకర్తలు వారిగ్రామంలోని సమస్యలను స్వయంగా తెలుసుకొన్న ఎంపి సమస్యల పరిష్కారానికి వీలైనంత సాధ్యమైనంతవరకు సమస్యలు తీరుస్తానని అన్నారు. మాయమాటలు చెప్పే నాయకున్నికాదని సమస్య ఏదైనా నావరకువస్తే పరిష్కారందిశంగా ముందుకు సాగుతానని అన్నారు.ప్రతిఒక్కరూ 2024 ఎన్నికల్లో వైసీపి పార్టీ గెలుపుకు కృషిచేసి ప్రజల పక్షా న నిలబడిన పార్టీ వైసీపి పార్టీని అత్యదిక మెజారిటీతో గెలిపిం చుకొని జగన్‌ను ము ఖ్య మంత్రి ని చేసుకో వాల్సి న బాద్యత ప్రతి నాయకుడు, కార్య కర్తలపై వుందని అన్నారు.ఈ కార్యక్ర మంలో జడ్‌పి టీసి ప్రభావతి,ఎంపిపి కంభం చం ద్రశేఖ ర్‌రెడ్డి,జిల్లా ఏడి సీసి బ్యా ంక్ డైరెక్టర్ రామాంజి నేయుల ు,క న్వీనర్ బసవరాజు,రాష్ట్ర వీరశైవ డైరెక్టర్ ప్రసాద్‌రెడ్డి, పాలబండ్ల చంద్ర శేఖర్, అశోక్‌రెడ్డి,రేవన్న, గంగాధరప్ప, సర్పంచ్‌లు, ఎంపి టీసీలు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# నిష్పక్షపాతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

## - 18 ఏళ్లు నిండిన వారు ఓటు హక్కు కోసం నమోదు చేసుకోవాలి - సబ్ కలెక్టర్ అపూర్వభరత్


జెండాఊపి ర్యాలీ ప్రారంభిస్తున్న సబ్ కలెక్టర్


సీనియర్ ఓటర్లను సన్మానిస్తున్న దృశ్యం

పెనుకొండ, జనవరి 25 ప్రభాతవార్త
.ప్రజాస్వామ్య దేశంలో ఓటు వజ్రాయుధమని ప్రతి ఒక్కరూ నిష్పక్ష పాతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని సబ్ కలెక్టర్ అపూర్వ భరత్ పేర్కొన్నారు. గురువారం సబ్ కలెక్టర్ కార్యాయలంలో 14వ జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమం లోనగర పంచా యితీ కమిషనర్ వంశీ కృష్ణ భార్గవ్, తహశీల్దార్ సురేష్‌బాబు తదితరులు పాల్గొ న్నారు. ఈ సందర్భంగా సబ్ క లెక్టర్ మాట్లాడుతూ.. జనవరి 1, 2024 నాటికి 18 సంవత్సరాలు నిండిన వారికి ఈ సంవత్సరం జరగబోయే పార్ల మెంట్, అసెంబ్లీ ఎన్నికల్లో ఓటు వినియోగానాఇకి హక్కు కల్పించా మ న్నారు. 18 సంవత్సరాలు నిండిన వారు ఓటు హక్కు కోసం నమోదు చేసు కోవాలన్నారు. ఓటు హక్కు నమోదు చేసుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన ఆనరు. స్వీప్ యాక్టివిటీలలో భాగంగా ఓటు హక్కు నమోదు చేపట్టా మ ని, అవగాహన కల్పించామన్నారు.ఎన్నికల రోజు కచ్చితంగా పోలింగ్ కేంద్రా నికి వచ్చి నిష్పక్షపాతంగా ఓటు హక్కును వినియోగించుకో వాలన్నారు. ఒత్తి ళ్లకు తలొగ్గకుండా ఓటు వేయాలని, ఓటు హక్కును వినియోగించుకోవాల న్నారు. మన దేశనాఇకి ఉన్న చరిత్ర ఏ దేశానికి లేదన్నారు. భవిష్యత్తులో మన దేశం అత్యంత శక్తివం తమైన దేశంగా మారుతుందన్నారు. ఎలక్ట్రాని క్ ఓటింగ్ యంత్రాలు రావడం జరిగిం దని, రిగ్గింగ్, మాల్ ప్రాజ క్టీస్‌కు ఎలాంటి అవకాశం లేకుండా ఎన్నికల నిర్వహణకు ఇది దోహపడుతోందన్నారు. ఓటు హక్కును ప్రతి ఒక్కరూ సద్వి నియోగం చేసుకోవాలన్నారు. సీనియర్ ఓటర్లను సన్మానిం చారు. అంతకు ముందు ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు అవుతామని, ఓటు హక్కును వినియోగించుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం శ్రీ సత్యసాయి డిగ్రీ కళాశాల విద్యార్థులతో కలిసి సబ్ కలెక్టర్ కార్యాలయం నుంచి అంబేద్కర్ కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యా ర్థులు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు పర్యటనను విజయవంతం చేద్దాం...మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు


మాట్లాడుతున్న కాలవ శ్రీనివాసులు.

రాయదుర్గం, జనవరి 25 ప్రభాతవార్త:
ఈ నెల 27న అనంతపురం జిల్లా ఉరవకొండ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ అధినేత నారాచంద్రబాబునాయుడు పర్యటనను విజయవంతం చేద్దామని మాజీ మంత్రి, తెలుగుదేశం పోలిట్‌బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు పిలుపునిచ్చారు. గురువారం స్థానిక పార్టీ కార్యాల యంలో నియోజకవర్గం టిడిపి నాయకులతో సమన్వయ కమిటి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నారాచంద్రబా బునా యుడు రా కదలిరా కార్యక్ర మంలో భాగంగా అనంతపురం జిల్లా ఉరవకొ ండలో పర్యటించనున్నారని ఈ కార్యక్రమాన్ని ప్రతి తెలుగుదేశం కార్యకర్త, నాయకులు పాల్గొని విజయవంతం చేయాల్సి న అవసరం ఎంతైనా ఉందని ఆయన సూచించారు. అనంతరం నియోజకవర్గంలోని గత ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడంతో ప్రజలు పలుడుతున్న బాధలను, ప్రజల ముందు ఉంచాలని ప్రతి కార్యకర్త ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని పని చేయాల్సి ఉందని ఆయన సూచించారు. నాయకులకు, కార్యకర్తలకు మధ్య చిన్న చిన్న బేధాభిప్రా యాలు ఉన్నా సర్దుకుపోవాలని ఆయన సూచించారు. 2024 ఎన్నికల్లో తెలుగుదేశం గెలవడ ం ఖాయం అధికారంలోకి రావడం ఖచ్చితం. కావున ప్రతి కార్యకర్త, ప్రతి నాయకుడు ఈ విషయాలను దృష్టిలో ఉంచుకొని పనిచేయాల్సి ఉందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్ర మంలో పట్టణాధ్యక్షుడు రాజు, ఐదు మండలాల కన్వీ నర్లు లాలేప్ప, హను మంతు, హనుమంతరెడ్డి, బలరామిరెడ్డి, గిరిమల్లప్ప, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు సిఎం కావాలని ప్రజలు కోరుకుంటున్నారు

## - వైసిపి పాలనలో జరుగుతున్న అక్రమాలను ప్రజలకు తెలియచేయండి
## - ఇంటిగ్రేటెడ్ ట్రైనింగ్‌లో మాజీ మంత్రి పల్లె


సమావేశంలో మాట్లాడుతున్న పల్లె

ఓబుళదేవరచెరువు, జనవరి 25, ప్రభాతవార్త : రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ఉంటేనే సాధ్యమ వుతుందని ప్రజలు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారని పుట్టపర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి పేర్కొన్నారు. స్థానిక ఐటిఐ కళాశాలలో గురువారం ఓడిసి, నల్లమాడ, అమడగూరు మండలాలకు చెందిన బూత్ కన్వీనర్లు, క్లస్టర్ ఇన్‌చార్జులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటిగ్రేటెడ్ ట్రైనర్లు మనోహర్‌నాయుడు, రామాంజినేయులు, వెంకటరమణ తదితరులు మాట్లాడుతూ.... సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుని పార్టీ నిర్వహించే కార్యక్రమాలను ప్రతి ఒక్క కార యకర్తకు చేరేలా బూత్ కన్వీనర్లు, క్లస్టర్ ఇన్‌చార్జులు కృషి చేయాలన్నారు. అదే విధంగా సూపర్ సిక్ స పథకాలను ప్రతి ఇంటి వెళ్లి వివరించాలన్నారు. అనంతరం పల్లె రఘునాథరెడ్డి మాట్లాడుతూ.... తెలుగుదేశం పార్టీ పట్ల ప్రజలు ఆదరణ చూపతున్నారన్నారు. ఇదే తరుణంలో టిడిపి శ్రేణులు మరింత ఉత్సాహంతో ప్రజల్లోకి వెళ్లి వైసిపి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించాలన్నారు. చంద్రబాబు అధికారంలో వస్తే అమలు చేసే సంక్షేమ పథకాలను వివరించాలన్నారు. రానున్న రోజులు చాల కీలకం అన్నారు. ప్రతి ఒక్క కార్యకర్త సైనికుడిలా పనిచేసి పార్టీని అధికారంలోకి తీసుకురావాల్సి బాధ్యత ఎంతైనా ఉందన్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి సామకోటి ఆది నారాయణ, రాష్ట్ర బిసి సెల్ ప్రధాన కార్యదర్శి అంజినప్ప, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు మంజునాథ్, ప్రధాన కార్యదర్శి బడిశం రామాంజినేయులు, రైతు సంఘం నాయకులు శ్రీనివాసరెడ్డి, జాకీర్ అహమ్మద్, మాజీ జడ్పిటిసి పిట్టా ఓబుళరెడ్డి, కన్వీనర్లు జయచంద్ర, గోపాల్‌రెడ్డి, మైలే శంకర, ప్రధాన కార్యదర్శి పీట్ల సుధాకర్, టిఎన్‌టియుసి నిజాం, టిఎన్‌ఎస్‌ఎఫ్ రామాంజినేయులు, మైనార్టీ నాయకులు ఆరీఫ్‌ఖాన్, షాను, ఇర్షాద్, నాయకులు కొండే ఈశ్వరయ్య, ఇడగొట్టు ఆంజనేయులు, గంటా శ్రీనివాసులు, డీలర్ గంగిరెడ్డి, చౌట కిష్టప్ప, చంద్రశేఖర్‌రెడ్డి, జెరిపిటి ప్రసాద్, షబ్బీర్, శ్రీనివాసులు, చాంద్‌బాష, పీట్ల నాగరాజు,పీట్ల రమణ తదితరులు పాల్గొన్నారు.

# రసవత్తరంగా కళ్యాణదుర్గం టిడిపి రాజకీయం

( మొదటి పేజీ తరువాయి ) సాధిస్తే ఆ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని అమిలినేని సురేంద్రబాబు యోచిస్తున్నట్లు సమాచారం. కళ్యాణదుర్గం, రాయదుర్గం, ఉరవకొండ నియోజకవర్గాల్లో తాగునీరు, సాగునీరు అందించేందుకు బిటిపి ప్రాజెక్టు చేపట్టారు. గతంలో టిడిపి ప్రభుత్వం ఉన్నప్పుడు ఈప్రాజెక్టును చేపట్టారు. జీడిపల్లి నుంచి మూడు కాలువలను తవ్వి తాగునీరు అందించాలన్నది పథకం ఉద్దేశ్యం. మూడు నియోజకవర్గాల్లో 120 చెరువులకు నీరందించవచ్చు. గత టిడిపి ప్రభుత్వ హయాంలో బిటిపి ప్రాజెక్టుకు టెండర్లు పిలువగా, బిటిపి ప్రాజెక్టు నిర్మాణం ఎస్‌ఆర్ ఇన్‌ఫ్రా డెవలపర్స్‌కు చెందిన అమిలినేని సురేంద్రబాబుకి పనులు వచ్చాయి. అప్పట్లోనే 30 కిలోమీటర్ల దూరం కాలవ తవ్వింది. అయితే ఎన్నికలు రావడంతో బిటిపి ప్రాజెక్టు నిర్మాణం ఆగిపోయింది. వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత మళ్లీ బిటిపి ప్రాజెక్టుకు టెండర్లు రద్దు చేసి టెండర్లు మళ్లీ పిలిచింది. మళ్లీ వైసీపీ ప్రభుత్వంలో కూడా అమిలినేని సురేంద్ర బాబుకు చెందిన ఎస్‌ఆర్ ఇన్‌ఫ్రా డెవలపర్స్ అనే సంస్థకే పనులు వచ్చాయి. అయితే నిర్మాణం పనులకు నిధులు సకాలంలో రాకపోవడంతో పనులు చేపట్ట లేక పోయారు. 2023 సంవత్సరం నవంబర్ నెలలో కాలువలకు సంబంధించి భూ సేకరణ కోసం వైసీపీ ప్రభుత్వం 90 కోట్ల నిధులను మంజూరు చేసింది. ఈ పరిస్థితులో మళ్లీ ఎన్నికలు రాబోతున్నాయి. రాబోయే ఎన్నికల్లో కళ్యాణదుర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలుపొంది బిటిపి ప్రాజెక్టు పూర్తి చేసి కళా ్యణదుర్గం, రాయదుర్గం ప్రాంత రైతుల కళ్లల్లో ఆనందం చూడాలని సురేంద్ర బాబు ఆశిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో టిడిపి అధిష్టాన వర్గం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాలి. కళ్యాణదుర్గం స్థానముకి వైసీపీ అభ్యర్థిగా సిట్టింగ్ ఎంపి తలారి రంగయ్యను వ్యూహాత్మకంగా వైసీపీ అధ్యక్షులు వైఎస్ జగన్ బరిలోకి దింపిన నేపథ్యంలో టిడిపి అధిష్టాన వర్గం ఎలా వ్యవహరిస్తుందన్న చర్చనీయంగా మారింది.

# రైతన్నరాజ్యం జగనన్నతోనే సాధ్యం - ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి


పాదయాత్రలో ఎమ్మెల్యేకు ఘనస్వాగతంపలుకుతున్న దృశ్యం

కొత్తచెరువు,జనవరి 25, ప్రభాతవార్త
రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డితోనే సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళుగా భావించి రైతన్నరాజ్యం సాధ్యమౌతుందని పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి తెలియజేశారు. ఈ నెల 19వ తేది నుండి ప్రారంభమైన వైఎస్ఆర్ విజయల సంకల్ప పాదయాత్రలో భాగంగా కొత్తచెరువు మండలంలోని చిన్నరాజుపల్లి, ఎర్రబల్లి, బండ్లపల్లి, నారాయణపురం, అప్పలవాండ్లపల్లి, పోతుకుంట, మరకుంటపల్లి మీదుగా తలమర్ల వరకు పాదయాత్ర కొనసాగించారు. ఈ పాదయాత్రలో ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీదర్ రెడ్డితో పాటు ఉమ్మడిజిల్లాల జడ్పి ఛైర్ పర్సన్ బోయగిరిజమ్మ పాల్గొన్నారు. వీరికి నాయకులు, కార్యకర్తలు బాణాసంచా పేలుస్తూ డప్పు వాయిద్యాలతో, మహిళలు హారతులు పడుతూ ఘనస్వాగతంపలికారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, ముఖ్యంగా ఈ పాదయాత్ర 193 చెరువులకు కృష్ణాజలాలతో నింపి బీడువారిన బూములను సస్యశ్యామలం చేసి రైత్నల ముఖాల్లో ఆనందం చూడాలన్నదే తమ ధ్యేయమన్నారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున వైఎస్ ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. నేడు వైఎస్ఆర్ విజయ సంకల్ప పాదయాత్ర8వ రోజున తల మర్ల గ్రామంనుండి ఉదయం 7 గంటలకు ప్రారంబమై ఇరంగపల్లి, వంగంపల్లి, నాగిరెడ్డిపల్లి మీదుగా కొత్తచె రువుకు వచ్చి అక్కడి నుండిబుక్కపట్నం బయలుదేరి వెళ్ళనున్నట్లు తెలియజేశారు.

# మినీ మ్యానిఫెస్టోను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్ళాలి


మాట్లాడుతున్న మాజీ మంత్రి పల్లె

పుట్టపర్తిటౌన్, జనవరి 25, ప్రభాతవార్త
ఇటీవల తెలుగుదేశం పార్టీ ప్రవేశ పెట్టిన మినీ మ్యానిఫెస్టోలోని అంశాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్ళి వాటి ఉపయోగాలను వివరించాలని మాజీమంత్రిపల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని టిడిపి కార్యాలయంలో ఇంటిగ్రేటెడ్ శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈశిక్షణకు సంబంధించి సిబ్బందితో మాట్లాడుతూ, సాంకే తిక విధానం, పార్టీ ప్రతిష్టకు ఏ విధంగా ఉపయోగపడుతుందో తెలియ జేశారు. యాప్‌లను ఉపయోగించి ఎలాంటిచిన్న సమస్యలైనా త్వరితగతిన పార్టీలోని అగ్రనాయకులకు చేరే విధంగా ఉపయోగపడుతుం దన్నారు. సామాన్య ప్రజలు, కార్యకర్తలు నాయకుల సమస్యలను మెసేజ్, ఆడియో రూపంలో షేర్ చేయడానికి అవకాశం ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని అందరూ చక్కగావినియోగించుకొని పార్టీ ప్రతిష్టకు కృషి చేయాలన్నారు. మాజీ మం త్రి పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిం చడంలో చంద్రబాబుకు మించిననాయకుడు లేడన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రదాన కార్యాలయం వివిధ యాప్‌లను ప్రవేశపెట్టి పార్టీకార్యకర్తల్లో ఉత్సా హాన్ని నింపి పార్టీ ముందుకు నడిపిస్తోందన్నారు. ప్రతి ఒక్కరూ సోషల్ మీడియా వేదికగా వైసిపి ప్రభుత్వం చేస్తున్న అక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలన్నారు. ఎన్నిక లు ఎప్పుడు జరిగినా పార్టీ విజ యంలో కీలక పాత్ర పోషిం చేది కార్యకర్తలే అన్నా రు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్లు, క్లష్టర్ ఇం చార్జ్‌లు, యూనిట్ ఇన్‌చార్జ్ లు, బూత్ కన్వీనర్లు, పార్టీ పరిశీలకులు బచ్చులపుల్లయ్య, పార్లమె ంట్‌కో ఆర్డినేరట ర్ మనోహర్‌నా యుడు, వెంకట రమణ, ఐటిడిపి పార్ల మెంట్ అధ్యక్షులు రామాంజి నేయు లు, మహమ్మద్ రఫి, పుల్ల ప్ప, దయ్యాల ఉమాపతి తదితరులు పాల్గొన్నారు.

# 12.60 కోట్ల వ్యయంతో నూతన ప్రభుత్వ ఆసుపత్రి ప్రారంభించిన ఎమ్మెల్యే కేతిరెడ్డి


ఆసుపత్రిని ప్రారంభిస్తున్నకేతిరెడ్డి వెంకటరామిరెడ్డి


నూతన ఏరియా ఆసుపత్రి

ధర్మవరం, జనవరి 25 ప్రభాతవార్త
శ్రీ సత్యసాయిజిల్లా, ధర్మవరం పట్టణ కేంద్రంలో నాబార్డ్ నిధులతో రూ.12.60 కోట్ల అంచనా వ్యయంతో ప్రాంతీయ ఆసుపత్రి ఆధునీకరణ, నూతన భవన ప్రారంభోత్సవ స్థానిక శాసనభ్యులు కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ప్రారంభించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ బోయ గిరిజమ్మ హాజరయ్యారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ.. పట్టణంలో అనారోగ్య ంతో చిన్నపిల్లలు ఆడప డుచులు ఇబ్బందులు పడుతున్నారని గమనించి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తెలియపరిచి మాతశిశు ఆసుపత్రిని ప్రారంభించారు. ప్రభుత్వ అభివృద్ధిలో భాగంగా ముఖ్య భూమిక పోషించే విద్యా వైద్య రంగాలలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చిందని, ప్రజల వద్దకు పాలన అందిం చడం మాత్రమే కాకుండా, కుటుంబ ఫిజిషియన్, ఆరోగ్య సురక్ష లాంటి ఎన్నో పథకాల ద్వారా ప్రజల వద్దకు ఆరోగ్యాన్ని అందించడం, ఆరోగ్యశ్రీలో భాగంగాసుమారు 3257 వ్యాధులను చేర్చడమే కాకుండా, నగదు రహిత చికిత్సను రూ.25 లక్షల వరకు పెంచి, పేదవారికి అండగా వైసీపీ ప్రభుత్వం నిలుస్తుందని తెలియజేశారు. రానున్న రోజుల్లో ప్రజలందరూ మరొక్కసారి జగనన్నను గెలిపించుకుని, ముఖ్యమంత్రిని చేసుకోవాల్సి న అవసరం ఎంతై నా ఉందని వారు తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఆసుపత్రి సూపరిం టెండెంట్ నజీర్ అహ్మద్, మున్సిపల్ చైర్మన్ కాచర్ల లక్ష్మీ, జిల్లా ప్రజా పరిషత్ వైస్ చైర్మన్ సుధాకర్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్లు, వార్డు కౌన్సిలర్లు, వైద్యశాఖ అధికారులు, గుర్రం శ్రీనివాసులు రంగారెడ్డి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమన్వయ కర్త ఈరలక్కప్పను ఆశీర్వదించి గెలిపించండి


మాట్లాడుతున్న మడకశిర పరిశీలకులు పోకల అశోక్‌బాబు


మాట్లాడుతున్న మాజీ మంత్రి హెచ్ నర్సేగౌడ్


మాట్లాడుతున్న రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రవిశేఖర్‌రెడ్డి

మడకశిర టౌన్, జనవరి 25 ప్రభాతవార్త
మడకశిర నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా నియమించిన ఈరలక్కప్పను, ఎంపి అభ్యర్థి శాంతమ్మను సైతం అత్యధిక మెజార్టీతో గెలిపించాలని నియోజకవర్గ పరిశీలకులు పోకల అశోక్‌బాబు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈరలక్కప్పను ఇన్‌చార్జ్‌గా ఎంపిక చేసిన తర్వాత తొలి తాలూకా స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోకల అశోక్‌బాబు మాట్లాడుతూ.. ఈరలక్కప్ప మంచితనం, నిబద్ధతను చూసి సామాన్యుడికి సైతం వైకాపాలో అత్యున్నత పదవులు అందిస్తారు అన్న సంకేతాన్ని ఇస్తూ నియోజకవర్గ ఇన్‌చార్‌జగా అతని ఎంపిక చేయడం పట్ల మీరందరూ స్వాగతించి అతని గెలుపుకోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. నియోజకవర్గం ఇన్‌చార్జ్ ఈరలక్కప్ప మాట్లాడుతూ.. పేదవాడిని అయిన నన్ను ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఇన్‌చార్జ్‌గా నియమించడం జరిగిందని ఈ నియోజకవర్గంలో ఉన్న అందరూ కూడా నాకు సహకరించి నా విజయానికి తోడ్పాటు ఇవ్వాలని మీ అందరి వాడుగా ఉంటూ మీ వెన్నంటి ఉంటానని ఆయన పేర్కొన్నారు. ఎంపి అభ్యర్థి వాంతమ్మ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పేద ప్రజల ఆశయ సాధన కోసం నిరంతరం తపించే వ్యక్తిని మరోమారు అతన్ని ముఖ్యమంత్రిని చేయడానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వైటి ప్రభాకర్‌రెడ్డి, మాజీ మంత్రి నర్సేగౌడ్, ఒక్కలిగ కార్పోరేషన్‌చైర్మన్ నళిని, జడ్పిటిసి భూతరాజు, ఎంపిపి విజయరంగే గౌడ్, కామరాజు, వక్కలిగ డైరెక్టర్‌నాగరాజుగౌడ్, రొళ్ల వైసీపీ నాయకుడు శివ ప్రసాద్, సర్పంచులు ఎంపిటిసిలు కన్వీనర్లు పాల్గొన్నారు.

# ఇచ్చిన మాట ప్రకారం బకాయిల మొత్తం చెల్లించిన గొప్ప వ్యక్తి జగన్..!


కార్యక్రమానికి హాజరైన మహిళా సంఘాల సభ్యులు

( మొదటి పేజీ తరువాయి ) 8,94,62,284 రూపాయలు వైఎస్ఆర్ ఆసార పథకం కింద ఇచ్చారన్నారు. మొత్తం నాలుగు విడతల్లో ఈ మండలానికి రూ.35,78,70,620 రూపాయలు అక్క చెల్లెమ్మలకు ఇచ్చామని అన్నారు. నాలుగున్నరేళ్లలో 4,500 ఇళ్లు తీసుకొచ్చామని ఎమ్మెల్యే తెలిపారు. అయితే పరిటాల రవీంద్ర, పరిటాల సునీత ఇద్దరూ 25 ఏళ్లుగా మంత్రులుగా ఎమ్మెల్యేలుగా ఉన్నారు. రాజశేఖర్‌రెడర్డి ఇచ్చింది తప్ప వాళ్లు ఈ 25 ఏళ్లలో ఇన్ని ఇల్లు తెచ్చారా అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్, నర్సి రెడ్డి, ఎంపిపి, మజ్జిగ అంజలి, జడ్పిటిసి, మెట్టు గోవిందరెడ్డి, వైస్ ఎంపిపి, ఎంపిటిసిలు, సర్పంచులు, చైర్మన్లు, డైరెక్టర్లు, వైఎస్ఆర్‌సిపి నాయకులు, యాదిండి నరసింహారెడ్డి, పవన్‌కుమార్‌రెడ్డి, ఎస్టిడి శ్రీనివాస్‌రెడ్డి, గృహ సారథులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, స్టోర్ డీలర్లు, మండల నాయకులు, కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

# రైతు కుటుంబాన్ని ఆదుకున్న ఎమ్మెల్యే పెద్దారెడ్డి




అనంతపురం,జనవరి 25 ప్రభాతవార్తబ్యూరో
యాడికి మండలం వి.కొత్తపల్లి గ్రామానికి చెందిన పేద రైతు రాచమల్ల శివశంకర్‌రెడ్డికి చెందిన గడ్డి వాము ప్రమాద వశాత్తు 2 రోజుల క్రితం కాలిపోయింది. పెద్ద నష్ట ం వాటిల్లింది. ఎమ్మెల్యేపెద్దారెడ్డి తనయుడు కేతిరెడ్డి సాయి ప్రతాప్‌రెడ్డి గురువారం కొట్టాలపల్లి గ్రామం చేరుకుని బాధిత రైతు శివశంకర్‌రెడ్డిను పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి వెంకటరామిరెడ్డి, వైసీపీ మండల నాయకులు రమేష్‌బాబు, కొమ్మప్రసాదరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం చేస్తున్న దృశ్యం